సాయిరాఘవ మూవీమేకర్స్



# స్వరార్ణవం

రచన, దర్శకత్వం : విద్యాధర్ మునిపల్లె




బి1/72, 2వ లైను, పాతపట్టాభిపురం,
గుంటూరు – 522006
సెల్: 91–85229 90888
91– 91601 96556

| | | |
|---|---|---|
| శంకరదీక్షితార్ | – | 60 |
| శరభయ్య | – | 58 |
| సూర్యం | – | 46 |
| శివయ్య | – | 58 |
| సునాదమాల | – | 16–21 |

# సంక్షిప్త కథ

సంగీత సరస్వతిని ధనానికి కానీ, పేరు ప్రఖ్యాతుల కోసంకానీ ఉపయోగించను, కేవలం సేవానిరతి కోసం మాత్రమే ఉపయోగిస్తానని సరస్వతీమాత సాక్షిగా, పంచభూతాల సాక్షిగా విద్యను నేర్పిన గురువులకు, ఇతర సంగీత గురువులకు మనస్ఫూర్తిగా ప్రమాణం చేస్తాడు శంకరదీక్షితులు. ఆయన ద్వారా తన సంగీతాన్ని రికార్డింగ్ చేయించి ధనం పొందాలని విదేశాల నుంచి వచ్చిన సూర్యం నిరాశ చెంది ఒక వ్యూహం పన్నుతాడు. తన కుమార్తెనే శంకరదీక్షితులుకు తెలియకుండా శరభయ్య ద్వారా పరిచయం చేసి సంగీతం నేర్పించి తీసుకెళతాడు. అనుకోని విధంగా పక్షవాతానికి గురౌతాడు సూర్యం. సునాదమాల నేర్పిన విద్య ద్వారా తన తండ్రికి కళావైద్యంతో చికిత్స చేయమంటాడు శంకరదీక్షితులు. సునాదమాల తన గానామృతం ద్వారా ప్రకృతిని పులకరింపచేసి సూర్యం స్వస్థత పొందేట్లు చేస్తుంది.

ఏకళైనా రాణించాలంటే వాటి మూలాలను విస్మరించకుండా ప్రేమతో ఆస్వాదిస్తూ నలుగురికీ పంచగలిగిన నాడు తప్పకుండా ఆ కళారూపం ప్రజల్లో మిగిలిపోతుందని చెప్పి శంకరదీక్షితులు

పరమేశ్వరునిలో ఐక్యమౌతాడు.

సంగీతానికి వున్న విశిష్ఠత దాని ఆరాధించి ఆస్వాదించే వారికి మానసికోల్లాసమే కాక రుగ్మతల నుండి విముక్తి లభించుటమే కాక ఆరోగ్యవంతమైన, శక్తివంతమైన సమాజ ఆవిర్భావానికి నాంధీవాక్యం పలకే దిశగా అడుగులు వేయమని ప్రభోదిస్తుంది ఈ నాటిక.

## బహుమతులు

తెలుగు కళాసమితి కువైట్ **2014**లో నిర్వహించిన జాతీయస్థాయి నాటిక రచనల పోటీలో పాల్గొని **105** నాటికల్లో ఈ నాటిక కన్సొలేషన్ బహుమతిగా రూ. **5,000** పొందింది. ఇవికాక మరికొన్ని బహుమతులు కూడా సొంతం చేసుకుంది. త్వరలో దీనిని చిత్రీకరించనున్నారు.

# స్వరార్ణవం

సాంఘిక నాటిక

## 1.వ సీన్

శంకర దీక్షిత్ నటరాజస్వామికి పూజ చేస్తాడు. ప్రక్కనే సరస్వతీ దేవికీ పూజ చేస్తాడు. త్యాగరాజ, అన్నమాచార్య, పురందరదాసులకి ప్రణమిల్లుతాడు. బల్లమీద పెట్టిన తంబుర తీసుకొని కళ్ళకద్దుకొని వీధి వైపు చూస్తాడు. ఎవరి రాక కోసమో అతని కళ్ళలో నిరీక్షణ కనిపిస్తుంది.వాళ్ళు రారని అతను ఒక నిర్ణయానికి వస్తాడు. చాపమీద కూర్చుంటాడు. కళ్ళు మూసుకొని తన్మయత్వంతో ఒక అద్భుతమైన రాగాన్ని ఆలాపన చేస్తాడు. ఇంతలో అతని రాగానికి ఒక మృదంగం తాళం కలుపుతూ శరభయ్య ప్రవేశిస్తాడు. శంకరం కళ్ళు తెరిచి చూస్తాడు. సమయం దాటినందుకు మన్నించమన్నట్లుగా శరభయ్య వేడుకోలుగా అభినయిస్తాడు. అంతే శంకరం పాట అందుకుంటాడు. శరభయ్య తన్మయత్వంగా వాయిస్తుంటాడు. శంకర దీక్షిత్, శరభయ్య ఇద్దరూ వారి వారి వాయిద్యాలను సంప్రదాయ బద్ధంగా ప్రక్కన పెడతారు.

శంక : ఏంటి శరభయ్య! ఆలస్యమైందే.!

శరభ : అదీ.!

శంక : సరేలే.! సమస్యలు ఎవరికైనా వుంటాయ్.! కానీ ఒక పనికి సమయం కేటాయిస్తే ఆ సమయానికి అందుకోవాలి.

శరభ : క్షమించండయ్యా.!

శంక : నీ మృదంగ శబ్దంలో ఏదో లోపమున్నట్లుంది. నాదంలో తేడా వచ్చింది. బాగు చేయించ వచ్చుగా.!

శరభ : డబ్బులు చూసుకొనీ...!

శంక : డబ్బు అవసరమైతే అడగమని చెప్పానుకదా.! (అంటూ జేబులో చేయి పెడతాడు. తన వద్ద ఏమీ లేదని అర్థం చేసుకుని సాయం చెయ్యలేక పోయినందుకు భావోద్వేగానికి గురవుతాడు. ఇంతలో ఏదో గుర్తు వచ్చిన వాడిలా..) రేపు ఇస్తాను. సంగీత సరస్వతికి మనం చేసే ఈ అర్చనకు నాదం ప్రముఖమైంది. నాదంలేని రాగం, జీవంలేని దేహంతో సమానం.

(బైట వున్న అమ్మాయిని రమ్మని శరభయ్య సైగ చేస్తాడు. సునాదమాల వస్తూనే శంకరం కాళ్ళకు నమస్కరిస్తుంది.)

శంక : ఎవరు శరభయ్యా ! ఈ అమ్మాయి.!

శివ : (ప్రవేశం) దండాలయ్యా.!

శంక : రా శివయ్యా.! ఏంటి విషయం.!

శివ : అయ్యా.! ఈ యేడాది కౌలు.! (శంకర దీక్షిత్ అందుకు తగ్గట్లు అభినయిస్తుంటాడు.) నలభై బస్తాల వడ్లు, ఐదుబస్తాల మినుములు, ఐదు బస్తాల కందులు ఇంకా..!

శంక : (తనేమీ అడక్కుండానే చెబుతున్న శివయ్యను ఉడికిస్తున్నట్లుగా..) ఆ..! ఇంకా..!

శివ : ఇంకా..! (శంకరదీక్షిత్ చర్యను అర్థంచేసుకొని బుర్రగోక్కుంటూ..) అయ్యా.! అయన్నీ గోదాములో పెట్టించానయ్యా.!

శంక : ఆ లెక్కలెందుకు శివయ్యా.! ఆరుగాలం శ్రమించి నేలతల్లిని మీ చెమటతో తడిపి పండించిన గింజల్ని నాకు తెచ్చిస్తున్నావ్.! శ్రమ మీదైతే తినేవాణ్ణి నేను. ఇంకా లెక్కలు చెప్పాలా..!

శివ : పంతులుగారూ.! పంట పండించాలంటే భూమికావాలిగా... ఆ భూమే లేకపోతే నేనేడ పండిత్తానండీ.! అయినా ఈ పానం మీరు పెట్టిన బిచ్చం. లేకపోతే పచ్చవాతంతో కుక్కి మంచంలో పడి.. అయినోల్లందరి సేతా మాటలు పడాల్సొచ్చేది. అసొంటి బతుకు బతికే కంటే సచ్చిపోటమే నయమని ఈపాటికి సచ్చేవోన్ని.!

శంక : ఏం మాటలయ్యా అవి.! భగవంతుడిచ్చిన సంగీత విద్యతో సాధ్యమైంది కాబట్టి నయం చేయగలిగాను.!

శివ : అలా సెప్పటం మీ మంచితనమయ్యా.!

శరభ : నిజం చెప్పావయ్యా శివయ్యా.!

శంక : (శివయ్యతో..) నీతో మాట్లాడటం కష్టమేనయ్యా.!

శివ : మీ అటొంటోల్లు మాటాడినా పాడినట్టే వుంటదయ్యా.!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Swararnavam**

* * *